Tholi Aksharam.com

# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

మా అక్షరమే - మీ అయుధం

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 203 పేజీలు - 6 శనివారం 15 జూన్ 2024

## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





## పక్క రాష్ట్రాలకు చేరుతున్న జీలుగు విత్తనాలు

- కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వ్యవసాయ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న రైతన్న
- జిల్లాలలో పక్కదారి పడుతున్న సబ్సిడీ విత్తనాలు
- 60శాతం సబ్సిడీ ద్వారా జీలుగు విత్తనాలు
- ప్రణాళికలు పంపడంలో వ్యవసాయ అధికారుల విఫలం
- డేటా ఎంట్రీలో అనేక అవకతవకలు
- విత్తన చట్టం నిబంధనలకు విరుద్ధంగా విత్తనాల అమ్మకాలు
- పక్కదారి పట్టిన పచ్చిరొట్ట విత్తనాలు
- వ్యవసాయ అధికారులకు అండగా జిల్లా అధికారి, డివిజనల్ అధికారులు

**తొలి అక్షరం/మహబూబాబాద్, 13 జూన్:** ఉమ్మడి జిల్లాల్లో జీలుగు విత్తనాలు పక్క రాష్ట్రాలకు వ్యవసాయ అధికారుల అండదండలతో వెళ్తున్నాయని తెలిసిన రైతులు ఆందోళనలు చేపట్టారు.చాలామంది రైతులు నాకు తెలియకుండా మా మీద సబ్సిడీ స్వాహా చేయడం ఏమిటని ఆందోళన గురవుతున్నారు.దళారుల నుండి రక్షించాల్సిన వ్యవసాయ అధికారే అవినీతికి పాల్పడటం ఏమిటని రైతుల విస్మయానికి గురవుతున్నారు.ఈ ఉదాంతం తెలిసిన రైతులు అధికారులకు ఫోన్ చేయగా జీలుగా విత్తనాల మాట ఎత్తగానే ఫోన్ కట్ చేసి స్విచ్ ఆఫ్ చేస్తున్నారు.దీని మీద వేరే శాఖ అధికారుల ద్వారా విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని కోరుతున్నారు తద్వారా నిజాలు వెలికి తీసి సంబంధిత అధికారులు,షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.కొంతమంది సెలవుల్లో వెళ్ళినట్టు సమాచారం.రైతు అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుంటే క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అమలుపరచడంలో కిందిస్థాయి అధికారులు రైతుల దగ్గర తీసుకెళ్లడంలో విఫలం కావడంతోపాటు అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీలో వస్తున్న విత్తనాలని బ్లాక్ మార్కెట్‌కు తరలించి అమ్మకంలో వీరు ముందుండి రైతులకు స్టాక్ లేదని వస్తుందని మాయమాటలు చెప్పి రైతులను మోసాలకు గురి చేస్తా ఉన్నారు. అక్కడక్కడ కొంతమంది రైతులకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

వివరాలు 2లో

## పెద్దపల్లి, నారాయణపేట ఘటనలపై సీఎం రేవంత్ సీరియస్



**తొలి అక్షరం/హైదరాబాద్,13 జూన్:**నారాయణపేట, పెద్దపల్లి జిల్లాల్లో జరిగిన అమానుష ఘటనలను ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారు. భౌతిక దాడులు, అరాచకాలు, హత్యలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి అమానుషంగా హత్య చేయడంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డీజీపీ రవిగుప్తాను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో పట్టపగలు గువ్వల సంజీవ్ అనే వ్యక్తిని కొట్టి చంపిన ఘటనపైనా సీఎం సీరియస్ అయ్యారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.



## కెటిఆర్‌కు హైకోర్టు నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,13 జూన్:**మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కెటిఆర్ ఎన్నికల అఫిడవిట్లపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు కెకె మహేందర్ రెడ్డి, లగిశెట్టి శ్రీనివాసులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికల అఫిడవిట్లలో కెటిఆర్ తప్పుడు సమాచారం ఇచ్చారని ఆ పిటిషన్లలో పేర్కొన్నారు. వీటిపై విచారణ జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు విచారణ చేపట్టారు. కెటిఆర్, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, సిరిసిల్ల రిటర్నింగ్ ఆఫీసర్‌కు నోటీసులు జారీ చేశారు. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.

## ఏపి ఉప ముఖ్యమంత్రిగా పవన్

**తొలి అక్షరం/అమరావతి,3 జూన్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ కు ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చింది. ఆయనకు పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అడవులు, శాస్త్ర-సాంకేతిక శాఖలను కేటాయించింది.టిడిపి వర్గాల కథనం ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తన కుమారుడు నారా లోకేశ్ కు మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖలను కేటాయించింది. బుధవారం నాయుడు సహా 24 మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. పి. నారాయణకు కీలక శాఖ అయిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖను కేటాయించారు. ఆయన రాజధాని అమరావతి ప్రాంతాభివృద్ధి బాధ్యతలు కూడా తీసుకున్నారు.



## ఆ ఫోటోలతో సీఎం రేవంత్ రెడ్డి ఫిదా...

**తొలి అక్షరం/హైదరాబాద్,13 జూన్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఓ జర్నలిస్ట్ పంపిన ఫోటో సంచలనంగా మారింది. ఆ ఫోటోలను సీఎం రేవంత్ రెడ్డి తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం, మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఈ బాలికలను చూస్తుంటే ఆనందంగా ఉందంటూ తెలిపారు. ఊరికి కిలో మీటర్ దూరాన ఉన్న పాఠశాలకు రూపాయి ప్రయాణ ఖర్చు లేకుండా వెళ్లగలుగుతున్నారంటూ చాలా ఆనందంగా ఉందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ పథకం వల్ల మేం ఉచితంగా బస్సెక్కి స్కూలుకు వెళ్లగలుగుతున్నాం అని తమ చేతిలో ఆధార్ కార్డులు చూపిస్తూ వాళ్లంతా సంతోషం వ్యక్తం చేస్తుంటే.. చాలా ఆనందం వేసిందని తెలిపారు. ఒక జర్నలిస్టు మిత్రుడు ఈ ఫోటో తీసి నాకు పంపాడు. అది చూసిన నాకు చాలా ఆనందంగా ఉందంటూ ట్వీట్ వేదిగా పోస్ట్ చేశారు రేవంత్ . ఫ్రీ బస్సు జర్నీ మహిళల కోసమే కాకుండా స్కూళ్లకు వెళ్లే బాలికలకు కూడా ఎంత ఉపయోగ పడుతుందో ఈ ఫోటో చూస్తే అర్థమవుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఇది మా కాంగ్రేస్ సర్కారు పాలన అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు.

## త్వరలో కేబినెట్ ముందుకు వన్ నేషన్..



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,13 జూన్:** దేశ వ్యాప్తంగా ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించేలా మోడీ ప్రభుత్వం ఆలోచన చేసింది. ఇందులో భాగంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది.సార్వత్రిక ఎన్నికలకు ముందే కమిటీ దేశ వ్యాప్తంగా ఆయా పార్టీల అభిప్రాయాలు సేకరించి ఒక నివేదికను తయారు చేసింది. అనంతరం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్మును కలిసి నివేదిక అందజేసింది. అయితే త్వరలోనే నివేదిక కేంద్ర క్యాబినెట్ ముందుకురానుంది. ఇందుకోసం కేంద్ర న్యాయశాఖ సంసిద్ధమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.100 రోజుల అజెండాలో భాగంగా దీన్ని సాధ్యమైనంత తొందరగా క్యాబినెట్ ముందు ఉంచనున్నట్లు తెలిపాయి. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి వంద రోజుల్లో చేపట్టే కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రధాని మోడీ అన్ని శాఖలకు సూచించారు. దీనికి అనుగుణంగానే న్యాయశాఖలోని శాసన విభాగం రెడీ అవుతోంది.జమిలి ఎన్నికలపై అధ్యయనం చేసిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ.. ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదిక అందించింది. లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని అందులో సిఫార్సు చేసింది. వీటితోపాటు మూడు స్థాయిల ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితా, ఓటరు కార్డులను రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించింది. మరోవైపు ఇదే అంశంపై అటు న్యాయశాఖ కూడా త్వరలోనే తన నివేదికను అందజేయనున్నట్లు సమాచారం.

## రాష్ట్రంలో రాగల రెండు రోజులు వర్షాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,13 జూన్:** రాగల రెండు రోజులు తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలిక పాటి నుంచి ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పది జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.తెలంగాణ నుంచి మధ్య బంగాళాఖాతంలోని ప్రాంతాల వరకు కొనసాగిన ద్రోణి శుక్రవారం రాయలసీమ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కి.మీ నుంచి 5.8 కి.మీ మధ్యలో కొనసాగుతుంది. గాలులు పశ్చిమ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.శుక్రవారం మెదక్ జిల్లాలో వడగాళ్ల వాన కురిసినట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. శనివారం రాష్ట్రంలోని నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, మహ బూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

# 25 సార్లు రక్తదానం చేసిన ఐలోని అభిషేక్



**తొలి అక్షరం/గీసుగొండ,13 జూన్:**గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన సోషల్ సర్వీస్ ఐలోని అభిషేక్ శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికీ 25 సార్లు రక్తదానం చేయడం జరిగిందనీ అన్నారు.ఈ సందర్భంగా రక్తదానం మరొకరికి ప్రాణదానం అంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా బంధువులకు,మిత్రులకు,ఎమ్మెల్యే ల పుట్టిన రోజులు,మహానుభావల జయంతి కి రక్తదానం చేస్తూ ఉండడం జరుగుతుందని, ఎన్నిసార్లు రక్తం ఇస్తే ఫిల్టర్ అవుతూ ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణని కలిసిన టేస్కాబ్ చైర్మన్, మధుమతి - రవీందర్ రావు ఎంపీపీ ఐనవోలు



**తొలి అక్షరం/పర్వతగిరి, 14 జూన్:** ఈరోజు శుక్రవారం న ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వగృహంలో మార్నెని రవీందర్ రావు తెలంగాణ టేస్కాబ్ చైర్మన్ బాధ్యతలు తీసుకున్న తరువాత శ్రీమతి మధుమతి -రవీందర్ రావు ఎంపీపీ ఐనవోలు దంపతులతో కలిసి శ్రీమతి.ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ జిల్లా అధ్యక్షురారు మరియు వరద రాజేశ్వర్ రావు దంపతులకు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి కలిశారు.వర్ధన్నపేట సొసైటీ చైర్మన్ రాజేష్ ఖన్నా, క్రిష్టరెడ్డి, జోజిరెడ్డి, మధు కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డిపై మరో భూకబ్జా కేసు నమోదు

**తొలి అక్షరం/హైదరాబాద్,13 జూన్:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్ఎ మల్లారెడ్డిపై పేట్‌బషీర్‌బాద్ పోలీసులు మరో భూకబ్జా కేసు నమోదు చేశారు. మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డిపై మొత్తం ఏడు సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు సమాచారం. పేట్ బషీర్ బాద్ లో 32 గుంటల భూమి ఆక్రమణకు గురై నిర్మాణాలు కూల్చివేసినట్లు శేరి శ్రీనివాస్ రెడ్డి అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి పేట్ బషీర్ బాద్ పోలీసులను ఆశ్రయించాడు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు మల్లారెడ్డిపై కేసు నమోదు చేశారు. తాజాగా మల్లార్ రెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డి జోక్యంతో సుచిత్రలో పెద్ద వివాదం చోటుచేసుకుంది. ఈ కేసులో పేట్ బషీర్ బాద్ మల్లారెడ్డిని అరెస్ట్ చేసి, జైలుకు తరలించిన విషయం విదితమే. నగర శివారులోని కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల గ్రామంలోని సుచిత్ర పరిధిలోని సర్వేనెంబర్ 82, 83లో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య భూ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే.అయితే మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి మాత్రం రెండున్నర ఎకరాల భూమి తమదేనని వాదిస్తున్నారు. 1.11 ఎకరాల భూమి తమదని మరో 15 మంది చెబుతున్నారు. సర్వే నెం.82లోని స్థలంలో మల్లారెడ్డి, ఆయన అల్లుడు, మరో 15 మంది మధ్య వాగ్వాదం జరిగింది. ఒక్కొక్కరు 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశారని 15 మంది పేర్కొనగా, కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు నిచ్చింది. అయితే ఈ స్థలంపై కోర్టు ఉత్తర్వులు ఉన్నందున ఆ స్థలంలో ఎలాంటి గొడవలు జరగవద్దని పోలీసులు ఇరువర్గాలకు సూచించారు. అయితే మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని 15 మంది సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూ వివాదం ఇంకా కొనసాగుతూనే ఉండగా ఇప్పుడు మరో భూవివాదంలో మల్లారెడ్డిపై కేసు నమోదు చేయడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకుంది.



# పక్క రాష్ట్రాలకు చేరుతున్న జీలుగు విత్తనాలు

(మొదటి పేజీ తరువాయి)

## కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వ్యవసాయ అధికారులు ఇబ్బందులు పడుతున్న రైతన్న

రైతు సంక్షేమ కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం పంటల్లో అధిక దిగుబడి రావాలని రాయితీపై పంపిణీ చేస్తున్న జీలుగ విత్తనాలు రైతులకు అందని ద్రాక్షలా మారుతుంది.సేంద్రియ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సాహించేలా జీలుగ విత్తనాలు కొరత లేకుండా చూడాల్సిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ మింగేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తు వచ్చిన స్టాక్ ను దొడ్డిదారిన బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు.వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో జీలుగ విత్తనాల కోసం రైతులు రోజు ఆగ్రోస్ కేంద్రాల చుట్టూ తిరిగి వెళుతున్నారు.పచ్చి రొట్ట వాడకం ద్వారా భూసారం పెరగడమే కాకుండా నేలలో సూక్ష్మ జీవుల అభివృద్ధి జరిగి నేల గుల్లబారి పంటకు బలమైన వేరు వ్యవస్థ ఏర్పడి అధిక దిగుబడులు వస్తున్న క్రమంలో రైతులందరికీ ఈ మధ్యకాలంలో జీలుగ విత్తనాలపై ఆసక్తి చూపుతున్నారు.

## 60శాతం సబ్సిడీ ద్వారా జీలుగు విత్తనాలు

రైతుల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం 60 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు సరఫరా చేస్తుంది.30 కిలోల జిలుగ విత్తనాల బ్యాగు ధర 2790 రూపాయలు ఉండగా అట్టి బ్యాగులు సబ్సిడీ ధర రాష్ట్ర ప్రభుత్వం 1116 రూపాయలకి అందిస్తున్నారు.

## డిమాండ్‌కు అనుకూలంగా ప్రణాళికలు పంపడంలో వ్యవసాయ అధికారుల విఫలం

ఖరీఫ్ సీజన్ కు ముందు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన వ్యవసాయ అధికారులు నిర్లక్ష్య వైఖరి వలన నేడు రైతన్నలు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.ఏప్రిల్,మే నెలలో వ్యవసాయ విస్తరణ అధికారులు,వ్యవసాయ అధికారి,డివిజన్ వ్యవసాయ అధికారి,జిల్లా వ్యవసాయ అధికారి సమక్షంలో ఆయా మండలంలో సాగుతున్న సాగు విస్తీర్ణం గత సంవత్సరం జరిపిన అమ్మకాలు దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకునే అవసరం ఉన్న ఎటువంటి నిర్ణయాత్మక ఆలోచనలు లేకుండా ఇష్టాని రీతిలో ప్రణాళికలు పంపడం వల్ల నేడు వర్షాలు పడిన కూడా రైతన్న జీలుగు విత్తనాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది విత్తనాలు దొరుకుతాయో దొరుకవనే ఆందోళనలో ఉండి వేయవలసిన పంట విషయంలో సరైన నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది.ఇటువంటి గందరగోళ పరిస్థితి కారణం సాగు విస్తీర్ణం మీద అవగాహన లేని వ్యవసాయ అధికారుల నిర్లక్ష్య ధోరణి ఇటువంటి పరిస్థితి కారణమైన వ్యవసాయ అధికారుల మీద వ్యవసాయ శాఖ మీద రైతన్నకు నమ్మకం సన్నగిల్లుతుంది.

## డేటా ఎంట్రీలో అనేక అవకతవకలు

మండల వ్యవసాయ అధికారులు పంపిన గణాంకల ప్రకారం ఆ జిల్లా అధికారి తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కి ఆయా మండలాల టార్గెట్ వివరాలు పంపడం జరుగుతుంది వారి ఆదేశాలకు అనుకూలంగా ఆయా మండల వ్యవసాయ అధికారులకు విత్తన సరఫరా చేయబడుతుంది.ఆ మండలంలో గల ఆగ్రోస్, ప్రాథమిక సహకార సంఘాలకు విత్తనం చేరడం జరుగుతుంది,అట్టి బ్యాగుల వివరాలని వ్యవసాయ అధికారి వారి శాఖ ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుంది.తదనంతరం అవసరానికి వచ్చిన రైతుల దగ్గర నుండి పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ సేకరణ చేసి అట్టి వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి ఆ రైతన్నకు అవసరానికి అనుకూలంగా ఆ రైతుకు ఉన్న విస్తీర్ణం ప్రకారం,వేసే పంటను ఆధారంగా వ్యవసాయ అధికారి తనకు ఎంత విత్తనం ఇవ్వాలో నిర్ణయం చేసి తనకు కేటాయించబడిన లాగిన్ లో పర్మిట్ జనరేట్ చేసి అట్టి పర్మిట్ నెంబర్ తో నిలువ ఉన్న స్టాక్ పాయింట్ దగ్గరికి సిఫార్ చేయడం జరుగుతుంది. దీనికంత మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుంది.అట్టి రసీదుతో రైతు సంబంధిత స్టాక్ పాయింట్ కు రైతు చెల్లించావల్సిన వాట చెల్లించి విత్తనం పొందుతారు.

## విత్తన చట్టం నిబంధనలకు విరుద్ధంగా విత్తనాల అమ్మకాలు

విత్తన చట్టం నిబంధనలను తుంగలో తొక్కుతున్న వ్యవసాయ అధికారులు రైతులకు సరఫరా అవుతున్న విత్తనాన్ని మండల వ్యవసాయ అధికారులు ఎక్కడ నుండి అయితే దిగుమతి చేసుకుంటున్నారో అట్టి దిగుమతి చేసుకున్న విత్తనాన్ని వ్యవసాయ అధికారి శాంపిల్ తీసి అట్టి విత్తనాన్ని సంబంధించిన ల్యాబ్ కు పంపి నాణ్యత ప్రమాణాలతో కూడిన విత్తన నివేదిక వచ్చిన తర్వాత మాత్రమే అట్టి విత్తనాలను రైతులకు విక్రయించాలి.కానీ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి నిబంధనలు పాటించకుండా అమాయకమైన రైతన్నను మోసం చేస్తూ విత్తనాలు కట్టబెడుతున్నారు.విత్తనం మొలకెత్తినప్పుడు రైతులు వ్యవసాయ అధికారికి తెలిపిన వాతావరణ మార్పుల వలన మొలకెత్తలేదని రైతన్నను మోసం చేసే పని చేస్తున్నారు.

## పక్కదారి పట్టిన పచ్చిరొట్ట విత్తనాలు

రైతు పేరు మీద వ్యవసాయ అధికారుల సబ్సిడీ స్వాహా చేస్తున్నట్టు లోతైన పరిశీలనలో తేటతెల్లమైంది.దీని మీద పూర్తిస్థాయిలో లోతైన పరిశీలన చేస్తున్న సందర్భంలో కొంతమంది నుండి విపరీతమైన ఒత్తిల్లు ఎదుర్కోవడం జరిగింది. సబ్సిడీ పొందిన రైతులు వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఉన్న జిల్లా,మండల అధికారులు డేటా ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించి కాలయాపన చేశారు. దీని మీద పూర్తిస్థాయిలో విచారణ చేయగా కండ్లు బైర్లు



కామ్మే నిజాలు బహిర్గతం అయ్యాయి. రైతులకు తెలియకుండానే వారు తీసుకున్న విత్తనాల కంటే ఎక్కువగా రికార్డులు నమోదు కావడం జరిగింది ఒక రైతు తన అవసర నిమిత్తం రెండు బస్తాల విత్తనాలు తీసుకుంటే వారి పేరు మీద ఐదు నుంచి ఆరు బస్తాలు తీసుకున్నట్లు రికార్డులో పొందుపరిచారు.అంతేకాకుండా మరొక మండలంలో మరొక రైతుని వివరణ కోరగా నేను తీసుకోక పోయినా నా పేరు మీద విత్తనాలు అమ్ముకున్నట్లు తెలిసిందని వాపోయారు. నేను గంటల కొద్ది లైన్ లో నిలబడిన విత్తనం ఇవ్వకుండా నన్ను ఇబ్బంది పెట్టారని తెలిపారు.దర్యాప్తులో భాగం గా మరొక మండలం వెళ్లి రైతు గురించి దర్యాప్తు చేయగా నా పొలంలో నేను ఎన్నడు జిలుగ విత్తనాలు సాగు చేయలేదని నేను అగ్రికల్చర్ ఆఫీస్‌కి ఇప్పటి వరకు వెళ్లలేదని అయినా కూడా నా వ్యక్తిగత డాటా అయినా ఆధార్ కార్డు,పట్టా పాస్ బుక్,మొబైల్ నెంబర్లు డేటా చోరీ చేసి నాపై సబ్సిడీలో విత్తనాలు తీసుకున్నట్టు రికార్డు నమోదయిందని తెలిసింది.ఇది తెలిసి నేను చాలా ఒత్తిడి గురయ్యాను.నా పేరు మీద ఎవరైతే రికార్డ్ ఎంట్రీ చేశారో ఎవరైతే నా డాటాని దొంగిలించారో వారిని తక్షణం సస్పెండ్ చేయాలని అలాగేవారిమీదచర్యలుతీసుకోవాలనిఆరైతు కన్నీరు పెట్టుకున్నారు.

## వ్యవసాయ అధికారులకు అండగా జిల్లా అధికారి, డివిజనల్ అధికారులు

తప్పు చేసినప్పుడు శిక్షించాల్సిన ఉన్నతాధికారులు అలాంటిదేమీ లేకుండా మండల వ్యవసాయ అధికారులకు తోడుగా ఉండి కింది స్థాయి ఉద్యోగులను బలి చేయడానికి సిద్ధమవుతున్నారు.ఈ తప్పు లో ఏఈఓల పాత్ర లేకున్నా వారిని బలి పశువు చేసేందుకు ఓ జిల్లా అధికారి మీటింగ్ నిర్వహించినట్టు ఒక సమాచారం.ఒక బస్తా(30కేజీలు) జీలుగల విత్తనం బ్లాక్ మార్కెట్లో 2000 రూ.లు పలికినట్టు సమాచారం.విత్తనం ధర భారీగా పెరగడంతో అమ్మకంలో ఆనంద ఉత్సవం.పెరిగిన ధరకు అణువుగా 40 నుండి 50 శాతం విత్తనం బ్లాక్ మార్కెట్లోకి వెళ్లినట్టు సమాచారం.

# ధరణి పోర్టల్‌లో సమస్యలకు త్వరలోనే పరిష్కారం : మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్,13 జూన్:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలతో సతమవుతూ సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఈ పోర్టల్‌తో ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, గృహ (హౌసింగ్), సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత తాను స్వయంగా ఖమ్మం జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని ఆయన వెల్లడించారు. శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్ కుమార్, మధుసూదన్‌లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని ఆర్‌వోఆర్ చట్టాన్ని (యాక్ట్‌ను) క్షుణ్ణంగా పరిశీలించిందని భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.లోపభూయిష్టమైన 2020 ఆర్ఓఆర్ చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్‌లో మార్పులు-చేర్పులు చేపట్టబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పార్ట్-బీలో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు ఇచ్చిన అన్నీ హామీలు అమలు చేయాలి : హరీశ్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,13 జూన్:** డీఎస్సీ నోటిఫికేషన్ పోస్టుల సంఖ్య పెంచడంతోపాటు, ఎన్నికల మేనిఫెస్టోలో యువతకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భర్తీ చేసిన పోస్టులకు నియామక పత్రాలు అందించి, 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని డబ్బా కొట్టుకోవడం తప్ప, యువత, నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమిటి? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రూప్స్ విద్యార్థుల వినతులను పరిగణలోకి తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా నిరుద్యోగులను అనేక విధాలుగా రెచ్చగొట్టిన నాయకులు, అధికారంలోకి రాగానే వారి పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారో ఈ దృశ్యాలే సజీవ సాక్ష్యంమన్నారు. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100, గ్రూప్ 2, గ్రూపు 3 పోస్టులు పెంచాలని అభ్యర్థులు.. నాయకుల కాళ్ళు పట్టుకొని వేడుకునే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100 ఎల్జిబిలిటీ పరిగణించాలని విజ్ఞప్తి చేసిన వారికి అధికారంలోకి రాగానే ఆ విజ్ఞప్తులు ఎందుకు కనిపించడం లేదని బీఆర్ఎస్ మాజీ మంత్రి ప్రశ్నించారు.25 వేల టీచర్ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎన్నికల హామీగా చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. 11 వేల పోస్టులు మాత్రమే వేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, 6 నెలలు గడుస్తున్నా ఆ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి ప్రణాళిక రూపొందించకపోవడం విద్యార్థులను మోసం చేయడమేనని హరీశ్ రావు విమర్శించారు.

# కువైట్‌లో మరణించిన వారి మృతదేహాలు తరలింపు

**తొలి అక్షరం/కొచ్చి,13 జూన్:** కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో బుధవారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు.ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుందన్న సమాచారంతో బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఆ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది.అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్ర మంత్రి సురేశ్ గోపి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు. మృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన గురువారం రాత్రి ఓ విమానాన్ని కువైట్ చేరుకొంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా.. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు. ఏపీకి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలిన వారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం ఢిల్లీకి వెళ్లనుంది.

# రైతుల పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

- ఏఐకేఎస్ తొర్రూర్ మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్‌కు వినతి






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్14:** రైతుల పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమం చేశారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ హూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం రైతు సంఘం మండల కార్యదర్శి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులకు ఉన్న పాత రుణాలను మాఫీ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులందరికీ ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.పంట పెట్టుబడి సహాయం కోసం మాఫీ చేసిన రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని,రుణాలు ఇవ్వకపోవడం వల్ల సాగు చేయలేని ఇబ్బందుల్లో రైతులు ఉన్నందున కొత్త రుణాలు ఇవ్వాలంటే పాత రుణాలు మాఫీ అయితేనే ఇస్తామని బ్యాంక్ మేనేజర్లు అంటున్నందున పాత రుణాలు తక్షణమే మాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.నకిలీ నాసిరకం విత్తనాలతో రైతులు మోసపోతున్నారని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన కూడా సిడపురుగులు వాతావరణ పరిస్థితులు, గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, పండిన పంటలు అమిత కనీసం పెట్టుబడులు కూడా పుడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇబ్బందులన్నీ తాళలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆపాలంటే ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని రైతులకు రుణమాఫీ చేయాలని, పంటలకు కొత్త రుణాలు ఇవ్వాలని,నకిలీ నాసిరకం విత్తనాలను అరికట్టి పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొల్లం అశోక్, తాళ్ల వెంకటేశ్వర్లు,రాపోలు వీరన్న,ధరావత్ యాకన్న, వెంకన్న,నక్క ప్రశాంత్,గుంటుక బొందయ్య,రాములు, ఎల్లయ్య, వెంకన్న,శ్రీనులు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



**తొలి అక్షరం/మరిపెడ,జూన్14:** మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని ప్రముఖ శ్రీ రామాలయాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను,స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ... మరిపెడ ప్రాంతంతో మనకు విడదీయరాని అనుబంధం ఉన్నట్లు తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి,గంట్ల రంగారెడ్డి,ఉల్లి శ్రీనివాస్,వీసారపు శ్రీపాల్ రెడ్డి,గంధ సిరి అంబరీష,అలువాల ఉపేందర్ ప్రజాపతి,కొంపల్లి సురేందర్ రెడ్డి,మెంచు అశోక్,బొనగిరి సత్యనారాయణ,గంట్ల సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డు మరమ్మతులపై ఆశలు సన్నగిల్లినవేళ

- వర్షాకాలంలో నడక నరకయాతన
- రైతులు సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు
- పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు





**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్14:**ఎవ్వరో వస్తారని ఎదోచేస్తారని ఎదురుచూసి మోసపోకుమ మైమరిచి నిద్రపోకుమా ఓ సినిమాల్లోని గేయం గుర్తుకొస్తుంది ఈ రోడ్డు దుస్థితిని చూస్తే నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలోని శ్రీరామగిరి నుండి లక్ష్మిపురం ఎక్స్ రోడ్డు వెళ్లే ఆలేరు డోనక రోడ్డు రైతులకు రాకపోకలకు శాపంగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డుపై నడవడం నరకయాతన చెప్పనలవి కానిది, అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన ప్రయోజనం లేకపోవడంతో రైతులే సమిష్టిగా కొంత సొంత డబ్బులు కూడబెట్టుకొని 60 ట్రాక్టర్ ట్రిప్పుల మోరాన్ని జెసిబి,ట్రాక్టర్లతో డోజర్,యంత్రాలతో రోడ్డు మరమ్మత్తులను చేపించడం జరిగింది.దాదాపుగా 200 మంది రైతులు వారికి నిత్యం వ్యవసాయ పనులకు ఇట్టి రోడ్డు పైనుండే రాకపోకలు ఉండడంతో బురద గుంటల మాయమైన ఈ రోడ్డు పై నానయాతన పడుకుంటూ రైతులు నడవాల్సిన దీన పరిస్థితి నెలకొంది గతంలో కూడా రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించాలని అనేకమార్లు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం జరగలేదు. ఇప్పటికైనా రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులు చూసి అధికారులు ప్రజాప్రతినిధులు ఇట్టి రోడ్డుపై మరమ్మత్తులు నిర్వహించాలని ప్రజలురైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సింగ అశోక్ పోతారాజు యాదగిరి,సంద కృష్ణ,మడిపేద్ది చంద్రయ్య,కడుద్దుల లింగారెడ్డి నర్సింగ వెంకన్న,పోతారాజు శ్రీశేలం,మాదరి ప్రశాంత్,బొమ్మిడి వినోద్ రెడ్డి,డోనికాని శ్రీనివాస్, పోరండ్ల వెంకన్న,రంజిత్,సాయి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 500 రోజులుగా ఉచిత స్టడీ హాల్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్14:** నల్గొండ జిల్లా నకిరేకల్ లో వాసవి కాలేజీలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్,వాసవి ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఉచిత స్టడీ హాల్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ చదువుకున్న వారికి ఇప్పటివరకు పోలీస్ కానిస్టేబుల్,డ్రగ్ ఇన్స్పెక్టర్,గ్రూప్-4,గురుకులం,నర్స్, ఉద్యోగాలు రావడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.చాలా మంది ఉద్యోగార్డులు కూడా గ్రూప్-1,టెట్ అర్హత సాధించారని తెలిపారు. రోజుకి 50 నుండి 60 మంది ఉద్యోగార్థులు వినియోగించకుంటున్నారని వీలున్న సమయంలో వచ్చి ఉచితంగా చదువుకోవచ్చని తెలిపారు.నేటికీ 500 రోజులు పూర్తి అయ్యిందని,అన్ని పోటీ పరీక్షలు పూర్తయ్యే వరకు ఇలాగే స్టడీ హాల్ నిర్వహిస్తామని నిర్వాహకులు బ్రహ్మదేవర నరేష్,కందగట్ల సందీప్ తెలిపారు.

## ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫీస్ ప్రారంభోత్సవం



**తొలి అక్షరం/బయ్యారం,జూన్14:**మహబూబాబాద్ జిల్లా కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా మానవ హక్కుల మండలి మహబూబాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆఫీస్ ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవేందర్,నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైర్మన్ షేక్ చాంద్ పాషా,స్టేట్ ఇన్చార్జ్ డాక్టర్ వి సురేష్ కుమార్ వైస్ చైర్మన్ సయ్యద్ సయీద్,స్టేట్ చీఫ్ సెక్రటరీ షేక్ చాంద్ పాషా,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అహ్మద్, అబ్దుల్లా నహీద్ ఖాజా గౌస్ మోహియోద్దీన్,జిల్లా వైస్ చైర్మన్ దొంతు నరసయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల నాగరాజు,జిల్లా జాయింట్ సెక్రెటరీ ధారావత్ వెంకట్రాం,జిల్లా అడ్వైజర్ రావూరి రామచంద్రయ్య, జిల్లా కోర్ కమిటీ మెంబర్ వాడపల్లి రాము,గ్రామ నాయకులు,మేధావులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న ఆర్మీ

- 52 సార్లు రక్తదానం చేసినందుకు అవార్డుకు ఎంపిక - రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందజేత - భవిష్యత్తులో ఎక్కువ మందికి రక్తదానం చేయడమే నా లక్ష్యం:ఆర్మీ రవి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్14:**ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నగరంలోని రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసిన రాష్ట్ర గవర్నర్ ఆమోదిత ఉత్తమ రక్తదాత అవార్డుకు ఆర్మీ రవి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు.52 సార్లు రక్తదానం చేసిన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్దవాగుతండాకు చెందిన ఆర్మీ రవి(బానోతు రవి)ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఉత్తమ రక్తదాతగా ఎంపిక చేశారు. ఈ ఎంపికలో భాగంగా శుక్రవారం రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డుతో పాటు షీల్డ్ ను అందజేశారు.జూన్ 14న ఆర్మీ రవి పుట్టిన రోజు కావడంతో ఆడిటోరియంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆర్మీ రవి మాట్లాడుతూ...52 సార్లు రక్తదానం చేయడం సంతోషంగా ఉందని,ఎంతో మంది అత్యవసర చికిత్స పొందుతున్న వారికి రక్తదానం చేసి వారికి నా వంతుగా సహాయపడ్డానానే సంతృప్తి ఉందన్నారు.ఆర్మీ యూత్ ఆర్గనైజేషన్ పేరుతో ఎన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తలసేమియా బాధితులకు రక్తదానం చేపిచ్చామని,భవిష్యత్తులో బ్లెడ్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎంతో మందికి రక్తదానం చేయ్యాలనిది నా కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ,ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్ వి కర్ణన్,గవర్నర్ కార్యలయ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా,రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా చైర్మన్ చంద్రమోహన్,ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లెడ్ బ్యాంకు ఇంచార్జ్ డాక్టర్ బాలు, బిఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ మంచ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీహెచ్ఎస్ దంతాలపల్లి విద్యార్థి ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కి ఎంపిక



**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్14:**మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రొయ్యల బద్రీనాథ్ ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు ఎంపిక కావడం జరిగింది.ఎంపిక అయిన ఈ విద్యార్థికి సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను 48వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం స్కాలర్ షిప్ ద్వారా అందజేస్తుంది.ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన రొయ్యల బద్రీనాథ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ రెడ్డి,ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఏ.శ్రీదేవి, ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు బి. సురేష్ కుమార్,పాఠశాల స్టాప్ సెక్రటరీ టీ.సురేందర్ గుప్తా,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న యూనియన్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ అనిల్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (సైదులు) ,జూన్14:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీ కి చెందిన యూనియన్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ అనిల్ కుమార్ బదిలీ పైన వెళ్తున్న సందర్భంగా తొలి అక్షరం తెలుగు దినపత్రిక లో తన అనుభవాలను పంచుకున్నారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...ఇంతకాలంగా బ్యాంకులో తనతో పనిచేసిన సహచర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తొర్రూర్ యూనియన్ బ్యాంకు లో స్థానిక,గ్రామాల్లో ప్రజలకు సేవలందించడంలో ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేవిధంగా మున్ముందు బ్యాంక్ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ఆయన ఆకాంక్షించారు.

# యూనియన్ బ్యాంకులో 20 రూపాయల ప్రీమియంతో 2 లక్షల భీమా

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్14:**కేంద్ర ప్రభుత్వం సమర్పిస్తున్న అద్భుతమైన సామాజిక భద్రతా పథకం జీవన సురక్ష భీమా యోజన పథకాన్ని యూనియన్ బ్యాంకు ఖాతాదారులు ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని యూనియన్ బ్యాంకు డిప్యూటీ మేనేజర్ వాంకుడోత్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.ఇటీవల రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన ఓరుగంటి వెంకన్న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.యూనియన్ బ్యాంకు ఖాతాదారుడు అయిన ఓరుగంటి వెంకన్న జీవన సురక్ష పథకం కింద రూ.2 లక్షల భీమా పరిహారం నామినీ అయినటువంటి ఓరుగంటి హైమా కి డిడి రూపం లో అందచేశారు.ఈ సందర్భంగా ఓరుగంటి వెంకన్న కి ఈ పథకం ఉందని గుర్తించి భీమా పరిహారం త్వరగా అందేలా కృషి చేసిన డిప్యూటీ మేనేజర్ అనిల్ కుమార్ కి నామినీ ఓరుగంటి హైమ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రతి ఒక్కరు రక్తదానం చేసి పేదలకు ఉపయోగపడాలి

**- శ్రీ శ్రీ కవితమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**- మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ కృప ఉషశ్రీ**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్14:** ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న పేదవారికి ఉపయోగపడాలని ఇలాంటి కార్యక్రమాలపై రక్తదానం విస్తృత ప్రచారం చేయాలని తిరుమలాయపాలెం మెడికల్ సూపర్ డెంట్ డాక్టర్ కృప ఉషశ్రీ,డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు,డాక్టర్ ఎన్ నాగేశ్వరరావు తెలిపారు.శుక్రవారం శ్రీశ్రీ కవితమ్మ ఫౌండేషన్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి ఖమ్మం వారి సహకారంతో వారి ఆధ్వర్యంలో



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రక్తం అవసరమైనప్పుడు ఎక్కడ తయారు చేసేది కాదని మానవ శరీరంలో నుండి వచ్చేది రక్తమని ప్రతి పౌరుడు రక్తదానం చేస్తే నిరుపేద పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు భవిష్యత్తులో కూడా ఎన్నో క్యాంపులు నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ నర్సింగ్ ఆఫీసర్స్ శ్రీవిద్య, ఉపసంచాకురాలు వడిగా కవిత,తులసీదాస్, ప్రతిభ రెడ్డి,కవితమ్మ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కే.జార్జ్ పెర్మండేజ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణ దాతలు కాండి

**- జిల్లా శాఖ పాలకవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్14:**ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్త దాతల దినోత్సవంగా కార్యక్రమం జరుపుకుంటున్న సందర్భంలో శుక్రవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని వికాస్ హైస్కూల్లో పిల్లలకి రక్త దానం మీద వక్తృత్వ పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ...రక్తదానం మీద అపోహలను తొలగించుకోవాలని రక్తం దానం చేస్తే మనకు ఏదో శారీరకంగా ఇబ్బందులు వస్తాయనే అపోహ చాలామందిలో ఉందన్నారు.ప్రజల్లో నెలకొన్నది అది తప్పు అని పేర్కొన్నారు.రక్త దానం ద్వారా నూతన రక్తం మన శరీరంలో ఉత్పత్తి అవుతుందని రక్త దానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతలుగా సమాజంలో మనం ఉంటామని పేర్కొన్నారు కాబట్టి రక్త దాతలను తయారు చేయడంలో యువత పాత్ర ప్రధానంగా ఉండాలని కోరారు.రక్త



దానం మీద హైస్కూల్ పిల్లలకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో దాదాపు 30 మంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొని వారి ఉపన్యాసాలను ఇచ్చారు.అందులో ప్రథమబహుమతి సాయి వికాస్ ద్వితీయ పి.కీర్తన తృతీయ,ఆర్.అక్షిత్ రెండు కన్సోలేషన్ బహుమతులను న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించిన డాక్టర్ పి.కిరణ్ కుమార్,మన్నూరు కోటయ్య విజేతలను నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికాస్ హై స్కూల్ కమిటీ చైర్మన్ రేగురి వెంకన్న,కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్,రెడ్ క్రాస్ సొసైటీ పాలక సభ్యులు తమెర విశ్వేశ్వరరావు,లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ జోన్ చైర్మన్ సారథి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు తూనం శ్రవణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**- మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అభిమానులు**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, జూన్14:**తొర్రూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన మిత్రులు చకిలేల మణిరాజ్ ఆమంచి దయాకర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం సిరి హాస్పిటల్ ఎదురుగా రవి టెంట్ హౌస్ ముందు కేక్ కట్ చేసి మహా అన్నదానం కార్యక్రమం అదేవిధంగా వందేమాతరం ఫౌండేషన్ లో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకతను చాటుకోవాలన్నారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవత్వం దైవత్వమని తెలిపారు.ఈ సందర్భంగా అన్నదానం చేపట్టిన మిత్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చెరుకుపల్లి సురేష్,కొయ్యాడ సాంబశివ,తాళ్లపల్లి బిక్షం గౌడ్,బిజ్జాల వరప్రసాద్, కిరణ్,యాదగిరి నాయక్,రాయి పెళ్లి రాజు,అరుణ్ కుమార్,గంధం తిరుపతి,మోటు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి పలకరించింది

తొలకరి పలకరించింది
పుడమితల్లి పులకరించింది
చెమటొడ్చే రైతు మోమున
మేఘం చిరుజల్లు చిలకరించింది
పైనేదో విరిగినట్టు శివునివిల్లు
ఫెళఫెళ ధ్వనులు,మెరిసేనవె మెరుపులు
ఆపై వానవెలిసి విరిసినదొక హరివిల్లు
కరువులొద్దు,అరువులు బరువులొద్దు
దుక్కిదున్ని విత్తునాటు రైతన్నా,
దేశానికి వెన్నుదన్ను నీవన్నా!



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,జూన్14:**

**- శ్యామ్ తెన్నేటి**

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటంలో టీవైజెఎఫ్ ఎల్లవేళలా ముందుంటుంది

**- ఈనెల 17న టీవైజెఎఫ్ యూనియన్ సమావేశానికి హాజరు కావాలి**

**- టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు), జూన్14:** తెలంగాణలోని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై పోరాటం సాగించి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లవేళలా ముందుంటుందని టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు.శుక్రవారం హైదరాబాదులో స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సమస్యలను జర్నలిస్టులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కారం జరగడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని ఆయన అన్నారు.జర్నలిజం ఎంతో విలువైనదని ఇందులో సమయం,సందర్భం అని లేకుండా 24 గంటలు సమస్యలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల కృషి అభినందనీయమని ఆయన అన్నారు.ఈనెల 17న హైదరాబాదులోనీ టివైజెఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పీ.వీ ప్రభాకర్ రావు కార్యాలయం చిరునామా ఇంటి నెంబర్: 8-2-467/4/ఏ/2/1 రోడ్డు నెంబర్ 5 హెూప్ హేమ సాయి అపార్ట్మెంట్స్ బంజారాహిల్స్ హైదరాబాద్ లో నిర్వహించే టివైజెఎఫ్ రాష్ట్ర స్థాయి సమావేశానికి టీవైజెఎఫ్ యూనియన్ సభ్యులు ప్రతి ఒక్కరు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.సమావేశం అనంతరం భోజన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులను తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల విద్యాధికారులు ఇచ్చిన సర్కులర్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా యూనియన్ జర్నలిస్టుల సమస్యలపై ప్రధానంగా చర్చలు ఉంటాయని ఆయన అన్నారు.ఈ సమావేశానికి టీవైజెఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.కనుక యూనియన్ లోని ప్రతి జర్నలిస్టు కచ్చితంగా సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

# మాజీ మంత్రి దయన్నపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తున్నాం

**- తొర్రూర్ జెడ్పిటిసి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్14:**గత రెండు రోజులుగా సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు కొందరు దుష్ప్రచరం చేస్తున్నారని ఆ వార్తను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి లేని పక్షంలో హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాటం చేస్తాం తప్పితే స్వార్థపూరిత రాజకీయాల కోసం పార్టీ మారాల్సిన అవసరం దయాకర్ రావు కి లేదు అని వారన్నారు. ప్రజలు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల మీద ప్రజల తరుపున నిలబడి పోరాటం చేస్తాం తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని బట్ట బయలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు వారు నిరంతరం పనిచేస్తారని తెలియజేయడం జరిగింది.ఇలాంటి దుష్ప్రచారాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# వామ్మో బడికి వేళైనాద సగటు మధ్య తరగతి తల్లిదండ్రుల భయం






**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్14:** వేసవి కాల సెలవులు ముగిసినది పిల్లలు అమ్మమ్మల ఇంటి నుండి ఇతర బంధువుల ఇంటి నుండి తమ సొంత ఇంటికి చేరుకోవలసినటువంటి సమయము ఆసన్నమైనది దుమ్ము పట్టిపోయిన బ్యాగులను దులుపుకొని కొత్త పుస్తకాల కోసం బ్యాగులను సిద్ధం చేసుకోవలసిన సమయం ఆసన్నమైనది.ప్రభుత్వాలు ఎప్పటిలాగే ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల పైన నామమాత్రపు ఉత్తర్వులను జారీ చేయడం జరుగుతుంది.కొద్ది రోజులపాటు హంగామాలు చేసి తర్వాత ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు యధావిధి గా వారి ఇష్టాలకు అనుసారం నిర్వహణ కొనసాగడం జరుగుతుంది.

## సామాన్య మధ్య తరగతి తల్లిదండ్రుల జేబులు గుల్ల:

బుక్స్,బట్టలు,పెన్నులు,పెన్సిల్లు అంటూ ఇలాంటి అనేకమైనటువంటి విద్యార్థుల అవసరాలకు మధ్యతరగతి తల్లిదండ్రుల జేబులు ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అందిన కాడికి దోచేస్తున్నాయి.ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉన్నాయి ఒక వైపు ప్రభుత్వా విద్యధికారులుప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల్లో పుస్తకాలు బట్టలు స్టేషనరీ కి సంబంధించినటువంటి అన్నింటిని అమ్మకూడదు అనిచెప్పిన కూడా ఏమాత్రం వారు పట్టించుకోవడం కాదు కదా కనీసం భయం కూడా లేకుండా పాఠశాలలోనే దుకాణాలు పెట్టడం జరుగుతుంది. మరికొన్ని పాఠశాలలు స్టేషనరీ బుక్స్ షాపుల కి అనుబంధంగా బుక్షాలను తెరవడంతోపాటు బట్టల దుకాణాల వ్యాపారులతో కమిషన్ పర్సెంటేజీల చొప్పున రహస్యపు ఒప్పందాలు కుదుర్చుకొని అధిక ధరలకు అమ్ముకోవడం జరుగుతుంది.అంతే కాకుండా అధిక ధరలకు పిల్లల తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా కూడా కొనేట్టుగా బలవంతం చేస్తున్నాయి.దీనిపైన ప్రతిసారి ప్రభుత్వాలు నామమాత్రం గానే తనిఖీలు నిర్వహించడం తర్వాత వదిలేయడం చాలా సాధారణంగా మారిపోయినటువంటి అంశంగా చెప్పుకున్నారు తల్లిదండ్రులు.అయితే ప్రస్తుతం ఉన్నటువంటి ఈ చదువుల ఫీజు అధిక భారం వల్ల సామాన్య మధ్యతరగతి పిల్లల తల్లిదండ్రుల జేబులు అందిన మేరకు ఖాళీలవుతున్నాయి.

## ఈ ప్రజా ప్రభుత్వంలో నైనా ప్రైవేటు పాఠశాలల నిర్వహణకు నియంత్రణ ఉండేనా ?

ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల పైన సరియైనటువంటి నిఘ నిబంధనలకు అనుగుణంగా నడిచే విధంగా చర్యలు ఉండాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు కోరుకుంటున్నారు ఎందుకు అనగా ప్రత్యేక కోర్సుల ఐ ఐటి,నీటు ల పేరిట అత్యధిక వసూళ్లకు పాల్పడుతూ ఉన్నాయి అయితే ఇక్కడ కనీస వసతులు నీయమ నిబంధనలు పాటించకుండ పాఠశాల యాజమాన్యలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా తమకేమీ పట్టదు అన్నట్టు స్థానికంగా ఉండే మండల అధికారులతో పాటు ఉన్నత అధికారులు కూడా ఎవరు స్పందించకపోవడం వల్ల తల్లిదండ్రులు మనోవేదన కు గురికావడం జరుగుతుంది.కార్పొరేట్ మరియు ప్రైవేటు పాఠశాల పైన చర్యలు తీసుకోవడం లో ప్రభుత్వాలు అనేక మార్లు విఫలం అవుతూ ఉన్నారని అర్థమవుతుంది అందువల్ల ఈ ప్రజా ప్రభుత్వం లోనైనా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాల ఆగడాలను అరికట్టాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పంపేనా??:

అయితే మధ్యతరగతి తల్లితండ్రులు ప్రభుత్వ స్కూళ్లకు పంపాలంటే ఏమాత్రం సముఖత లేదు ఎందుకు అంటే ప్రభుత్వ పాఠశాలో నిర్వహణ లోపం వల్ల మరియు ప్రైవేటు పాఠశాలల్లో యజమానులు పిల్లలకి ఐఐటి నీట్ లాంటి అనేకమైనటువంటి ప్రత్యేకమైన కోర్సులు ఇస్తున్నామని చెప్పి మభ్యపెట్టడం ద్వారా సదరు మధ్య తరగతి తల్లిదండ్రులు అయోమయ స్థితిలో ప్రైవేటు పాఠశాలలకు పంపించాల్సిన పరిస్థితి వచ్చింది అంతేకాకుండా కొన్ని ప్రైవేటు పాఠశాలలు అనుమతులు లేకుండానే ఐఐటి నీట్ వంటి సిలబస్తులు పేరిట అడ్మిషన్లను పొందడం కూడా జరుగుతుంది తప్పుడు సమాచారం తల్లిదండ్రులకి ఇస్తూ పొందుతున్న అడ్మిషన్లపై స్థానిక విద్య అధికారులు ఏ మాత్రం స్పందించకపోవడం కూడా ప్రభుత్వ పాఠశాల లు నిండక పోవడానికి ప్రధాన కారణం గా చెప్పవచ్చు. ఒక అంశముగా కూడా చెప్పుకోవచ్చు కొందరు అధికారు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకుకొమ్ముగాస్తున్నటువంటి సందర్భాలు ఎన్నోసార్లు వచ్చినా కూడా, వారిపై చర్య తీసుకోక పోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి జంకుతున్నారు అని తెలుస్తుంది ఇప్పటికైనా విషయాలపైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సాధించి ప్రైవేటు పాఠశాలల నిర్వహణపైన కఠిన నిర్ణయాలతో వ్యవహరిస్తూ సాధారణ మధ్య తరగతి తల్లిదండ్రులకు బాసటగా ఉంది అని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నరు.

# ర్యాంకుల పరంపరలో పరమారాద్యులు సుశాంత్

**- ఎంట్రెన్స్ పోటీ పరీక్షల్లో టాపర్గా నిలుస్తున్న సుశాంత్**
**- తెలంగాణ రాష్టస్థాయి ఇపపి సెట్ లో 54ర్యాంక్**
**- ఏపిఇపపి సెట్ లో రాష్ట్ర స్థాయి 9 ర్యాంకు**
**- జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా 265 వ ర్యాంక్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్14:**వరంగల్ జిల్లా రాంనగర్ కు చెందిన పరమారాద్యులు సుశాంత్ ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈ .ఏ.పి సెట్ లో రాష్ట్రస్థాయిలో తొమ్మిది ర్యాంకు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఈ ఏపీ సెట్ లో 54 ర్యాంకు ఆల్ ఇండియా జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ పరీక్షలో ఇండియా స్థాయిలో 265 ర్యాంకు ఓ బి సి కేటగిరిలో 31ర్యాంకు జేఈ మేయిన్స్ పరిక్షవో 156 రాంక్ ఇందో ఓ. బీ. సి కేటగిరిలో 21 ర్యాంకు సాధించినటువంటి సుశాంత్ చదువుల తల్లి ఒడిలో ర్యాంకుల పంటలు పండిస్తున్నాడు కష్టపడితే ఏదైనా సాధించుకోవచ్చనే తపన ఉన్న వ్యక్తిగా సుశాంత్ పలువురి మన్ననలు పొందుతున్నాడు ఎంట్రన్స్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనపరుస్తూ అందరి దృష్టి తనవైపు మళ్ళించుకునే విధంగా విజయాలు సాధిస్తున్నాడు.సుశాంత్ కుటుంబ నేపద్యం తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు తండ్రి సుధాకర్ సంగెం మండలంలోని ఉన్నత పాఠశాలలో గణిత పాధ్యాయుడుగా పని చేస్తున్నారు తల్లి శివకుమారి జనగాం జిల్లా నర్మెట్ట మండలంలో గండి రామవరం లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు.సుశాంత్ మొదటి నుండి విద్యపై ఆసక్తి పెంచుకొని ఉన్నత విద్యా చదవాలని చదువులో అగ్రగామిగా నిలవాలని అహర్నిశలు కష్టపడి తన తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా రాష్టస్థాయిలో ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ రాష్ట్రాల్లో భారతదేశంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చదువుల ఒడిలో ర్యాంకులు సాధిస్తూఉన్నతస్థాయి పోటీ పరీక్షల్లో దూసుకుపోతుండడం గమనార్హం.

## పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు: పరమారాద్యులు సుశాంత్

మొదట్నుండి తన తల్లిదండ్రుల ప్రోత్సాహం క్రమశిక్షణ కలిగినటువంటి రోజువారి దినచర్యలు సమయానుకూలంగా అభ్యసన విధానాన్ని ఏర్పరచుకోవడం వల్ల రాష్ట్రస్థాయిలో ఆల్ ఇండియా ఎంట్రన్స్ ప్రాధాన్యత ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉంది భవిష్యత్తులో ఇంకా చదువులో రాణించడానికి కృషి చేస్తూ దేశంలోని టాప్ కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని కోరిక సాకారం అవుతున్నందుకు సమాజంలో అత్యున్నత స్థానంలో సేవ అందించుటకు గొప్ప అవకాశం గా భావిస్తున్నాను.

# మూఢనమ్మకలపై పోలీసుల జాగృతి కాళజాత



**- ప్రజల్లో యువత చైతన్య పరచాలి**

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్14:**నెల్లికుదురు మండలంలోని రామన్నగూడెం గ్రామంలో జిల్లా ఎస్పీ రామానాథ్ కేకన్ అదేశదే శాల మేరకు శుక్రవారం స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ ఆద్వర్యంలో మూఢనమ్మకాల పై జాగృతి కళాబృందం వారిచే పోలీసు కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కళాకారులు మూఢనమ్మకాల పై మంత్రాలు భాణమతి చేతబడి నాటువైద్యం గుడుంబా గుట్కా లాంటి అలవాట్లపై పోలీసు కళాకారులు పాటలు నాటికల రూపంలో కాళప్రదర్శనలు గ్రామస్తులను ఎంతో ఆకర్షింపచేశాయి. చదువుకున్న యువత ప్రజల్లో చైతన్యం కోసం కృషి చేయాలన్నారు. ఎ ఎస్సై గుంటుక యాకయ్య, జాగృతి బృందం,పోలీసు,కళాకారులు,సతీష్,తిరుపతి, సంజీవ,పోలీసు కానిస్టేబుల్స్ కిరణ్,రఘు రమ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యువత రక్తదానానికి ముందుకు రావాలి

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**తొలి అక్షరం/భూపాలపల్లి టౌన్, జూన్ 14:** రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలు నిలుస్తాయని, అందుకు యువత స్వచ్చందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఐటి మాస్టర్ వారి ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలోని ఐటి మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ లో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, ఈ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రక్తదానంపై యువత గ్రామాలల్లో ప్రజలకు అవగాహన పెంచి రక్తదానం చేసేందుకు ప్రతీ ఒక్కరినీ ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో రక్తం కొరత లేకుండా చూడాలని అన్నారు. అనంతరం ఐటి మాస్టర్ కంప్యూటర్ విద్యార్థులు ఎమ్మెల్యేతో ఫోటోలు దిగారు.

# అంగన్వాడీ బడి -బాట నిర్వహించిన అంగన్వాడీ టీచర్ సుగుణ, ఇస్లావత్ సునీత ఆయా



**తొలి అక్షరం/పర్వతగిరి, 14 జూన్:**పర్వతగిరి మండలం ఇస్లావత్ తండ గ్రామలో అంగన్వాడీ టీచర్ సుగుణ , ఇస్లావత్ సునిత గారి ఆధ్వర్యంలో ఈ సారి ప్రభుత్వఅంగన్వాడీ లో ఇంగ్లీష్ నాణ్యమైన విద్య.డ్రెస్ లు . బుక్స్ లు మధ్యానం భోజనం. గుడ్లు అన్ని రకాల సౌకర్యాలు ఉంటుంది ప్రవేటు బడి వద్దు - ప్రభుత్వ బడి ముద్దు. మన ఊరు మన బడి కీ అందరు తల్లి తండ్రులు కలిసి ఈసారి ప్రీ. స్కూల్ పిల్లలు ఎక్కువ మంది కీ పైన చేర్పించగలరని అందరు సహకరించగలరు మన అంగన్వాడీ సెంటర్ డెవలఫ్ మెంట్ చేసుకొని కాపాడుకుందాం ఈ కార్యక్రమం లో ఇస్లావత్ తండ గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్. అంగన్వాడీ టీచర్ సుగుణ. ఇస్లావత్ సునీత ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపి కడియం కావ్య కడియం శ్రీహరి ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన పర్వతగిరి ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్



**తొలి అక్షరం/పర్వతగిరి , 14 జూన్:** ఈ రోజు శుక్రవారం నూతనంగా ఎన్నిక కాబడిన వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ . కడియం కావ్య గారిని మరియు స్టేషన్ ఘన్ పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి గారిని పర్వతగిరి యం. పి. డి. ఓ శ్రీ మాలోతు .శంకర్ నాయక్ , ఎంపిఓ పాక శ్రీనివాస్,,ఏపిఓ సుశీల్ కుమార్,సూపరింటెండెంట్ అయేషా పర్వీన్ ,పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ , కార్యాలయ సిబ్బంది రాంప్రసాద్, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు.



# స్ఫూర్తిని పంచే వీడియో షేర్ చేసిన చిరంజీవి



తెలుగు సినిమా ఇండస్ట్రీలో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ మూసా ధోరణిలో సాగే సినిమాలకు స్వస్తి చెప్పడమే కాకుండా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నాడు.ఇక చిరంజీవి సినిమాలు చేయడమే కాకుండా కోట్ల సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్నాడు. ఇక తను చెబితే తన ఫ్యాన్స్ వింటారు. అనే ఒకే ఒక ఉద్దేశ్యం తో ఆయన చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌ను స్థాపించాడు.ఇక అక్కడ చిరంజీవి అభిమాని అని చెప్పుకునే ప్రతి ఒక్కరు పదుల సంఖ్యలో బ్లడ్ ఇచ్చి చాలామందిని కాపాడుతూ వస్తున్నారు. ఇప్పటివరకు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ నుంచి వచ్చిన బ్లడ్ తో చాలామంది ప్రాణాలను నిలబెట్టుకున్నారు. ఇక ఈరోజు "వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే" సందర్భంగా చిరంజీవి బ్లడ్ బ్యాంకులో యువకులు ఎక్కువ సంఖ్యలో బ్లడ్ ఇచ్చి చిరంజీవి పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూనే, సాటి మానవులకు హెల్ప్ చేయాలనే ఉద్దేశ్యం తో ఇలాంటి ఒక మహత్తర కార్యక్రమం లో వాళ్ళు కూడా ఒక భాగం అయినందుకు మురిసిపోతున్నారు.నిజానికి చిరంజీవి చేపట్టిన ఈ గొప్ప పని అనేది చాలా సంవత్సరాల నుంచి కొనసాగుతూ వస్తుంది. ఇక ఇప్పటికి చాలా మంది యూత్ బ్లడ్ ఇస్తు ఎందరో ప్రాణాలను కాపాడుతున్నారు. ఇక చిరంజీవి బ్లడ్ బ్యాంక్ స్థాపించినందుకు గాను ఆయనకు ఇప్పటివరకు చాలా అవార్డులు కూడా వచ్చాయి. పది లక్షల యూనిట్ లను మించి బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తాన్ని సేకరించారు. ఇక ఇప్పటివరకు యాక్సిడెంట్ అయిన యువకులకు కానీ, డెలివరీ లేడీస్ కి అలాగే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారందరికీ కూడా తన బ్లడ్ బ్యాంక్ ద్వారా సేవలు అయితే అందుతున్నాయి.ఇక చిరంజీవి హీరో గా తను సినిమాలు చేసుకుంటూ ఉండచ్చు కానీ తనను అంతటి వారిని చేసిన జనానికి ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశ్యం తోనే తను బ్లడ్ బ్యాంక్ ను స్థాపించానని చిరంజీవి చాలా సార్లు చెప్పాడు. నిజానికి చిరంజీవి బ్లడ్ బ్యాంక్ స్థాపించిన తర్వాతే చాలామంది యూత్ బ్లడ్ ఇవ్వడానికి సిద్ధపడ్డారు అంతకుముందు ఎవరూ కూడా బ్లడ్ ఇచ్చే వాళ్ళు కాదు ఒకరకంగా ఆయనే అందరిని మోటివేట్ చేశాడనే చెప్పాలి. ఒక ఇవాళ్ళ వరల్డ్ బ్లడ్ డోనార్స్ డే కావడం వల్ల చిరంజీవి బ్లడ్ ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలను కూడా తెలియజేస్తున్నాడు.



## ఈ క్యూట్ చిన్నారి టాలీవుడ్ క్రేజీ హీరోయిన్.. కానీ అదృష్టమే కలిసి రావట్లేదు..

ప్రస్తుతం సోషల్ మీడియాలో త్రోబ్యాక్ ట్రెండ్ ఈ రేంజ్ లో వైరలవుతుందో తెలిసిందే. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ బ్యూటీకి తెలుగులో ఆఫర్స్ అంతగా రావడం లేదు.రవితేజ సరసన నటించిన ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.. హీరోయిన్ అలాగే స్పెషల్ సాంగ్స్ అదరగొట్టేస్తుంది. చాలా ఫేమస్ ఈ అమ్మాయి.ప్రస్తుతం సోషల్ మీడియాలో త్రోబ్యాక్ ట్రెండ్ ఈ రేంజ్ లో వైరలవుతుందో తెలిసిందే. తాజాగా హీరోయిన్ డింపుల్ హయాతి చైల్డ్ హుడ్ ఫోటో నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. తెలుగులో నటించింది తక్కువ లే అయినా.. ఈ బ్యూటీకీ ఓ రేంజ్ ఫాలోయింగ్ వచ్చేసింది.డింపుల్ హయాతి.. అచ్చ తెలుగమ్మాయి. విజయవాడకు చెందిన డింపుల్.. నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. మొదట్లో మోడల్‌గా వర్క్ చేసి.. ఆ తర్వాత ల్లో ఆఫర్స్ అందుకుంది. గల్ఫ్ మూవీతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైంది. ఈ అంతగా ఆకట్టుకోలేదు.ఆ తర్వాత అభినేత్రి 2 తో నటిగా మంచి మార్కులు కొట్టేసింది. ఈ ల తర్వాత వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేశ్ లో సూపర్ హిట్టు నీ హైట్ అంటూ స్పెషల్ సాంగ్ చేసి ఒక్కసారిగా సెన్సెషన్ అయ్యింది. ఈ పాటతో తెలుగు ఇండస్ట్రీలో చాలా ఫేమస్ అయ్యింది.దీంతో డింపుల్ హయాతికి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన డింపుల్ హయాతికి ఇప్పుడు తెలుగులో ఆఫర్స్ అంతగా రావడం లేదు. రవితేజ సరసన ఖిలాడి లో మెరిసిన డింపుల్ చివరగా గోపిచంద్ నటిం చిన రామబాణం లో కనిపించింది.ఈ మూవీ తర్వాత డింపుల్ మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. ప్రస్తుతం ఇండస్ట్రీలో సైలెంట్ అయిన డింపుల్ హయాతి అటు సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం క్రేజీ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంది.

# రాజకీయాలపై సినిమాలు తీయను: ఆర్జీవీ



రామ్‌గోపాల్ వర్మ.. తెలుగులోనే కాదు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్న డైరెక్టర్. ఒకప్పుడు దేశం మొత్తం మెచ్చే సినిమాలు తీసిన అతడు..కొన్నేళ్లుగా దారుణమైన మూవీస్ తీస్తూ పతనమయ్యాడు. గతంలో ఏపీ రాజకీయాలపై పలు సినిమాలు తీసిన అతడు.. ఇక నుంచి వాటి జోలికి వెళ్లనని చెప్పడం గమనార్హం.రామ్‌గోపాల్ వర్మ శుక్రవారం (జూన్ 14) హైదరాబాద్ లో యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ పేరుతో ఇండస్ట్రీలోకి రావాలనుకుంటున్న యువ ప్రతిభావంతులకు అవకాశం ఇచ్చే ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఈ సందర్భంగా అతడు మీడియాతో మాట్లాడాడు. ఏపీలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లక్ష్యంగా ఆర్జీవీ కొన్ని సినిమాలు తీశాడు. వాటిలో ఆ ఇద్దరి పాత్రలనూ చాలా దారుణంగా చూపించాడు. ఇప్పుడా ఇద్దరూ ఏపీని ఏలబోతున్నారు. మరి ఇప్పుడు ఆర్జీవీ ఏం చేయబోతున్నాడు? వాళ్లపై మరో విధంగా సినిమాలు తీస్తాడా? ఇదే ప్రశ్నను మీడియా అడిగింది. దీనికి ఆర్జీవీ సమా ధానమిస్తూ.. ఇక మీదట తాను రాజకీయాల జోలికి వెళ్లను అని చెప్పడం విశేషం. "ఇక మీదట రాజకీయాల జోలికి వెళ్లను. నాకు తెలుసు మీరు ఈ ప్రశ్న అడుగు తారని. అందుకే ఇంతకుముందే చెప్పినట్లు నేను ఇక రాజకీయాలపై సినిమాలు తీయను. ఇక నుంచి దేవుళ్లపై మూవీస్ చేస్తాను" అని ఆర్జీవీ చెప్పడంతో అక్కడున్న వాళ్లంతా గట్టిగా నవ్వారు. ఆర్జీవీ గతంలో అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు, లక్ష్మీస్ ఎన్టీఆర్, వ్యూహంలాంటి సినిమాలు తీసిన విషయం తెలిసిందే.ఈ సినిమాలన్నీ చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు వ్యతిరేకంగా తీసినవే. బాబును విలన్ లాగా, పవన్ కల్యాణ్ ను మరీ ఓ కమెడియన్ లాగా అతడు చూపించిన తీరు టీడీపీ, జనసేన అభిమానులను తీవ్రంగా ఆగ్రహానికి గురి చేసింది. ఈ నేపథ్యంలో తానిక రాజకీయాల జోలికి వెళ్లనని ఆర్జీవీ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.**ఆర్జీవీ యువర్ ఫిల్మ్..** ఆర్జీవీ తన కొత్త కార్యక్రమం యువర్ ఫిల్మ్ గురించి ఈ సందర్భంగా వివరించాడు. చిత్ర పరిశ్రమలోకి రావాలనుకునే యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ లక్ష్యమని స్పష్టం చేశాడు. ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ వివరాలను వివరించాడు. ఈ కార్యక్రమంలో పోటీకి ఎంపికైన షార్ట్ ఫిలింస్ మేకర్స్, ఆర్జీవీ డెన్ ప్రొడ్యూసర్ రవి పాల్గొన్నాడు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఈ కాంటెస్ట్ కు ఎంట్రీలు రావడం విశేషం.వివిధ ప్రాంతాల్లో సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ తమలో ఎంతో ప్రతిభ ఉండి కూడా అవకాశాలు పొందలేకపోతున్న వారు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారికి ఇండస్ట్రీతో ఒక యాక్సెస్ ఇచ్చే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కాంటెస్ట్ ఆర్జీవీ యువర్ ఫిల్మ్. ఈ కాంటెస్ట్ అనౌన్స్ చేసిన తర్వాత దాదాపు 400 ఎంట్రీలు వచ్చాయి. ఇవి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఉన్నాయి. వీటిలో 11 షార్ట్ ఫిలింస్ షార్ట్ లిస్ట్ చేసి ఎంపికచేశాం అని ఆర్జీవీ చెప్పాడు.

# ఆ పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే తీశాం..




విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప'ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు నిర్మించిన ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.శుక్రవారం నాడు ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో.. లిడా.మోహన్ బాబు మాట్లాడుతూ..లి 'కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుంది. భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించాం. ఎంతో వ్యయప్రయాసతో నిర్మించాం. భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహా నటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. శరత్ కుమార్ తీసిన పెదరాయుడు సినిమాను నేను తీశాను. ఎలాంటి పాత్రనైనా అవలీలగా శరత్ కుమార్ పోషించగలరు. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు. అన్ని రకాల అంశాలుంటాయి. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం. ముందుగా కన్నప్ప కోసం కృష్ణంరాజు గారితో మాట్లాడాం. విష్ణు కోసం కన్నప్ప తీయాలని అనుకుంటున్నానని చెబితే.. ప్రభాస్ కోసం రాసుకున్న కథను కూడా కృష్ణంరాజు గారు ఇచ్చేశారు. మేం మున్ముందు ఇంకా ఎన్నో ఈవెంట్‌లు నిర్వహిస్తాం. నిర్మాతగా నాకు మాత్రమే కాకుండా.. కన్నప్ప టీంకు ప్రజలందరి ఆశీస్సులు కావాలి' అని అన్నారు.లివిష్ణు మంచు మాట్లాడుతూ..లి ' 'కన్నప్ప'ను ప్రతీ ఒక్క ఆడియెన్ భుజానికి ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభిమానుల నుంచి వస్తున్న సపోర్ట్‌ని చూస్తూనే ఉన్నాను. అందుకే వాళ్లలోంచి కొంత మందిని ఇక్కడకు పిలిచాను. 2014లో కన్నప్ప జర్నీ ప్రారంభమైంది. 2015లో నేను కన్నప్పని డెవలప్ చేస్తూ వెళ్తుంటే.. తణికెళ్ల భరణి గారు పూర్తిగా నాకే అప్పగించారు. నా దైవం, నా తండ్రి మోహన్ బాబు గారు, విన్ని, వినయ్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే కన్నప్పను తెరపైకి తీసుకు రాగలిగాను. టీం సెట్ కాలేదు కానీ.. లొకేషన్ల కోసం వేట ప్రారంభించాను. శివుడు పర్మిషన్ ఇస్తే తీయడానికి రెడీగా ఉండాలనే అంతా సెట్ చేసి పెట్టుకున్నాను. గత ఏడాది ఆ శివుడు పర్మిషన్ ఇచ్చారు. మేం సినిమాను తీశాం. ఆయన ఆశీస్సుల వల్లే సినిమాను తీయగలిగాం. కన్నప్ప మైథాలజీ కాదు.. కన్నప్ప మన చరిత్ర. కట్టు కథ అంటే నమ్మకండి.. రెండో శతాబ్దంలో జరిగిన కథ. చోళ రాజుల టైంలో జరిగింది. ఏడో శతాబ్దంలోనూ కన్నప్ప గురించి శంకరాచార్యులవారు చెప్పారు. 14వ శతాబ్దంలో నాయనార్ల గురించి ధూర్జటి రాశారు. అందులో 9వ నాయనార్ కన్నప్ప.18వ శతాబ్దంలో బ్రిటీష్ వాళ్లు ఇంగ్లీష్‌లో ప్రింట్ చేశారు. బికనీర్ యూనివర్సిటీలో ఆ పుస్తకం చూశాం. ఆ పుస్తకాన్ని చదివి.. ఎంతో జాగ్రత్తగా తీసి ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నాం. కన్నప్ప నా బిడ్డలాంటిది. ఈ కన్నప్ప కోసం ఇంత మంది ఆర్టిస్టులని ఎందుకు తీసుకున్నామనేది సినిమా చూస్తేనే అందరికీ అర్థమవుతుంది. నేను ఇప్పుడు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఇకపై ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి అప్డేట్ వస్తూనే ఉంటుంది. ఇది నా వర్షెన్‌లో రాసుకున్న 'కన్నప్ప'. అందుకే వరల్డ్ ఆఫ్ కన్నప్ప అని అందరినీ ఆహ్వానించాం. నేను రెండో శతాబ్దం కథను చెబుతున్నాను. దానికి తగ్గట్టుగా ఉండాలనే న్యూజిలాండ్ లొకేషన్‌లో సినిమాను తీశాం. బడ్జెట్ గురించి ఆలోచించలేదు. చరిత్రలో నిలిచిపోయే సినిమా తీస్తున్నామని ముందుకు వెళ్లాం. నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ అద్భుతంగా నటించారు. ఈ కన్నప్ప మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా. హర హర మహదేవ్' అని అన్నారు.



ఖాళీ థియేటర్‌లో కూర్చొని ఫొటోలకు పోజిచ్చింది ఫరియా అబ్దుల్లా.మిర్నా మేనన్ రెడ్ కలర్ డ్రెస్సులో ఫొటోషూట్‌లో పాల్గొంది.



నిహారిక